**పొ**గలు గ్రక్కుతున్న కాఫీ ఎదురుగా పెట్టుకుని డైనింగ్ టేబుల్ ముందు కూర్చుంది కాంతి. చల్లటి వాతావరణం. దానికితోడు రకరకాల జల్లెళ్ళతో జల్లిస్తున్నట్లుగా స్నో పడుతోంది. ముందు పెద్దపెద్ద పూరేకుల్లా మొదలై, చిన్న ఫ్లేక్స్‌గా మారి, ఆఖరున తెల్లటి ఇసుకలా తయారయ్యింది.

కిటికీ తెరలు ప్రక్కకులాగి దానివంకే చూడసాగింది కాంతి. నేలమీద, ఇళ్ళకప్పులమీద, కార్లమీద, చెట్లమీద, ఎక్కడ చూసినా తెల్లటి తెలుపు కళ్ళు జిగేలుమనేలా కాంతి పుంజాలు వెదజల్లుతోంది. ఇది భూగోళమా లేక మరేదైనా ప్లానెట్టా అని భ్రమ కలిగించేలా వుంది. మంచులో మునిగిన లాన్‌లో అక్కడక్కడా గడ్డిమొనలు, గగుర్పొడిచిన చర్మంమీది వెంట్రుకల్లా నిక్కబొడుచుకుని చూస్తున్నాయి.

స్నో వుధృతానికి స్కూళ్ళు కట్టేయటంతో ఆరోజు పిల్లలకు ఆటవిడుపు! స్నోసూట్లు, బూట్లు వేసుకుని బైటనే తిరుగుతున్నారు చాలామంది పిల్లలు. స్లైడింగ్ బోర్డులమీద కూర్చుని కాస్త ఎత్తు ప్రదేశంమీద నుండి క్రిందికి జారేవాళ్ళు, స్నోని ముద్దలు ముద్దలుగాచేసి బంతాట ఆడేవాళ్ళు, స్నోతో బొమ్మలు చేసేవాళ్ళు-వాళ్ళవాళ్ళ వూహానుసారంగా స్నోని రకరకాలుగా ఉపయోగించుకుని ఆనందిస్తున్నారు.

ఇంతలో 'బర్ బర్'మంటూ వికృతమైన మోత వినిపించింది. తలతిప్పి అటు చూసింది కాంతి. ఎవరిదో కారు పోతూపోతూన్నదల్లా స్నోలో ఇరుక్కుపోయి బైటికి రాలేక కుయ్యో మొర్రోమంటోంది. డ్రైవర్ ఎంత ప్రయత్నించినా విపరీతమైన చప్పుడు తప్ప ప్రయోజనం లేకపోయింది. ఆ అవస్త చూడలేక దగ్గర్లో స్నో షవల్ చేసుకుంటున్న ఒకాయన వచ్చి కారు తొయ్యటానికి సాయంపట్టాడు. ఇద్దరూ చాలాసేపు కుస్తీపట్టాక కారు కదిలింది.

అయ్యోపాపం అనుకుంటూ అటే చూస్తున్న కాంతి కారు కదలగానే తేలిగ్గా నిట్టూర్చింది. కార్లో ఒంటరిగా ప్రయాణంచేస్తూ అలా స్నోలో ఇరుక్కుపోవటం ఎంత ఇబ్బందికరమైన విషయం! అందులోనూ, కారు విషయంలో ఓనమాలు తెలియకపోతే, దగ్గర్లో మనుషులెవరూ లేకపోతే ఆ ప్రాణిగతి అధోగతే! సహాయం వచ్చేదాకా చలిలో గడ్డకట్టి చావాల్సిందే! ఇది కాంతి స్వానుభవంమీద తెలుసుకున్న విషయం—

** ** **

అవి క్రొత్తగా అమెరికా వచ్చిన రోజులు. యూనివర్సిటీలో చేరినాక నెమ్మదిగా అపార్ట్‌మెంట్ చూసుకుని, సెకండ్‌హేండ్ కారొకటి కొంది కాంతి. అదొక పాతడొక్కు! అప్పటికే లక్షమైళ్ళదాకా తిరిగి విసిగి వేసారిపోయి వున్నట్టువంటి దాకారు. దాన్ని చౌగ్గాకొని, అమ్మయ్య ఇక కమ్యూటింగ్ ఇబ్బంది తప్పిందిగదాని సంతోషపడింది. ఆమె వుంటున్నది పల్లె, పట్టణంగాని వూరు. కారు లేకపోతే కాళ్ళుతప్ప మరే రకమైన ప్రయాణసాధనం అందుబాటులోలేని పరిస్థితి. ఆ వూళ్ళో ఒకటిరెండు బస్సులు తిరుగుతున్నా వాటి వేళలువేరు, ఆమె షెడ్యూలు వేరు. ఇక, సైకిలు వాడదామన్నా శీతాకాలపు చలిలో, స్నోలో దాని వుపయోగం జీరో. కొన్నాళ్ళు ఎలాగోలా తిప్పలుపడి ఎలాంటిదో ఒకలాంటిది కారంటూ కొనక తప్పదని నిర్ధారణ అయినాకే ఆ కారు కొనటం జరిగింది.

కాని అసలు తిప్పలు అప్పుడే మొదలయ్యాయని గ్రహించటానికి ఎక్కువకాలం పట్టలేదు. కొనకముందు టెస్ట్‌డ్రైవ్ చేసినప్పుడు బాగానే వున్నదల్లా అదేమిటో కొన్న రెండవరోజు నుండే అసలు స్వరూపం చూపటం మొదలుపెట్టింది. పసిపిల్లవాడు హఠం వేసినట్లు నడిరోడ్డుమీద ఠక్కున ఆగిపోయి వూరుకునేది. ఒకసారి బ్రేకులు, ఇంకొకసారి ఇంజన్, మరొకసారి టైర్లు-ఇవన్నీ రిపేరు చెయ్యటానికి కారు కొన్నదానికి రెట్టింపయ్యింది.


డబ్బుపోయినా శనీ పోయిందిగదా ఇక కారుకేం ఢోకాలేదు అని సంతోషపడేంతలో అసలైన ఆపదలోనే పడేసింది. అప్పుడే నా తడాకా ఏంచూశావ్ అన్నట్లుగా.

అది మిడ్ వింటర్. దాదాపుగా ప్రతిరోజూ పడుతూనే వుంది స్నో. హైవేలు, రోడ్లూ, డ్రైవ్‌వేలూ ఒకప్రక్కన చేసేవాళ్ళు షవల్ చేస్తూనే వుండగా, ఇంకొకప్రక్కన పడేది పడుతూనే వుంది.

అట్లాంటి ఒకరోజున తెలిసిన వాళ్ళింట్లో పార్టీకి వెళ్ళి తిరిగివస్తోంది కాంతి. అంత బాడ్‌వెదర్‌లో వెళ్ళొద్దనుకుంది మొదట. తన చదువులో, తన హడావిడిలో మిగతా ఇండియన్స్‌తో కలిసేదే తక్కువ. ఎప్పుడైనా కాస్త తీరిగ్గా వుండి, అవకాశం వచ్చినప్పుడు తప్పక వెళ్ళటానికే ప్రయత్నిస్తుంది. అందులోనూ వాళ్ళు, స్నో మరీ ఎక్కువగా వుంటే ఆ రాత్రికి అక్కడే వుండిపోవచ్చని ఆఫర్ చేశారుకూడాను. అందుకే ధైర్యంచేసి బైలుదేరింది. పార్టీ అయిపోయేవేళకి స్నో నిలిచిపోవటంతో, వాళ్ళు వుండిపొమ్మన్నా ఫరవాలేదని మర్యాదగా తిరస్కరించి తిరుగు ప్రయాణమైంది.

వెళ్ళేటప్పుడు బాగానే వున్నరోడ్లు వచ్చేటైంకి అయిదారు అంగుళాల ఎత్తున పడిన స్నోతో మునిగిపోయి వున్నాయి. చాలా జాగ్రత్తగా, నెమ్మదిగా డ్రైవ్ చెయ్యసాగింది.

గాలికి ఎగిరివచ్చి పడిన స్నోతో గుట్టలు గుట్టలుగా



వుంది అక్కడక్కడా. వూపిరి బిగబట్టి స్టీరింగ్ తిప్పుతోంది. గుట్టలను తప్పించి తక్కువ స్నో వున్నచోట కారు పోనివ్వసాగింది. అర్ధరాత్రవ్వటంతో రోడ్లు దాదాపు నిర్మానుష్యంగా వున్నాయి. సగానికి పైనే వచ్చేసింది. ఇంకెంత, రెండుమూడు మైళ్ళే- అని తనకు తానే ధైర్యం చెప్పుకోసాగింది.

ఆమెలోని ధైర్యాన్ని పసిగట్టిందేమో కారుకో కొంటె బుద్ధి కలిగింది. కలిగిందే తడవుగా పోతూపోతూన్నదల్లా అక్కడేవున్న ఒక స్నోగుట్టలో చక్రాలు దూర్చుకుని

కెవరు సహాయం చేస్తారు? చుట్టూ పరికించి చూసింది. ఆ వీధికిరువైపులా ఖాళీస్థలం, పొలాలు తప్ప ఇళ్లన్నమాట లేదు. గుండె ఝల్లుమంది. సడెన్‌గా పరిస్థితి తేటతెల్లమైంది. బిలో జీరో టెంపరేచర్‌లో, ఆగిపోయిన కార్లో, మారణమృగాలలాంటి స్నో గుట్టలతో నిండిపోయిన ఈ మహారణ్యంలో చిక్కుకుపోయిన తనను రక్షించే నాథుడెవరు? ఇది హైవే కూడా కాదు, హైవే పెట్రోల్ వాళ్ళు కనబడతారేమోనని ఆశపడటానికి. ఏదో మారుమూలనవున్న కంట్రీరోడ్డు.

ఆ వార్త చదివి పార్టీకి వచ్చినవాళ్ళల్లో కొంతమంది అయ్యోపాపంఅనుకుంటారు.మరికొందరుమూర్ఖంగా వినకుండా వెళ్ళి తన ప్రాణాలు తనే తీసుకుంది అని విసుక్కుంటారు. తన తల్లిదండ్రులు ఇది విని ఏమౌతారో? వచ్చిపోవటానికి అంతదూరం వెళ్ళింది కూతురని కుమిలిపోతారు. శుభ్రంగా సంబంధం చూసి పెళ్ళి చేస్తామంటే వినకుండా ఒంటరిగా వెళ్ళి తన చావు తనే కొనితెచ్చుకుందని వాపోతారు.

పెళ్ళి సంబంధం! అది గుర్తురాగానే కాంతికి నవ్వొ



# కాంతిపథం

## యార్లగడ్డ కిమీర

చటుక్కున నిలిచిపోయింది. కంగారుగా యాక్సిలరేటర్ బలంగా నొక్కింది కాంతి. ముందు బర్‌బర్‌మంటూ పెద్ద చప్పుడు చేస్తూ అక్కడక్కడే కదిలాయి చక్రాలు. ఆ తర్వాత ఆ చప్పుడుకూడా ఆగిపోయి చలన రహితంగా నిలబడిపోయింది కారు. కాంతిలో కంగారు ఎక్కువయింది. ఇగ్నీషన్ ఎంత తిప్పినా కారులో ఏ మాత్రం చప్పుడూలేదు.

బాటరీ వీక్ అయిందా? ఇంజిన్ చెడిపోయిందా? కాంతికేమీ తోచలేదు. ఇప్పుడేమిటి దారి? ఈ నడి బజారులో, ఈ స్నో గుట్టలమధ్య ఇరుక్కున్న తన

ఈ చలిలో బిగుసుకుపోయి ప్రాణాలువిడవటం మినహా మరొకటి గోచరించటంలేదు. తనకీ విధంగా చావు రాసిపెట్టి వుండబట్టే వాళ్ళు వుండిపొమ్మన్నా వినక ఏదో మునిగిపోతున్నట్లు పరిగెత్తుకొచ్చింది. ముందు, ఈ డెడ్‌లీ వెదర్‌లో పార్టీకంటూ ఎందుకు బైలుదేరి నట్లు? ఎవరికైనా చెబితే తన్నే చివాట్లు వేస్తారు. అసలు ఎవరికైనా చెప్పేదాకా తను బ్రతికుంటేగదా? రేపీపాటికి పేపర్లో, "పార్టీకెళ్ళి తిరిగివస్తూ స్నోలో చిక్కుకుని, గడ్డకట్టి మరణించిన ఇండియన్ యువతి!" అంటూ తాటికాయంత అక్షరాలతో పడదూ?

చ్చింది. ఎప్పుడూ ఏదో ఒక విపత్తులో ఇరుక్కోవటం తన జాతకంలోనే వుందికాబోలు.

అప్పుడూ అంతే!


అమెరికా ప్రయాణ సన్నాహంలో తనుంటే, తన పెళ్ళి సన్నాహాలలో తల్లిదండ్రులున్నారు. ఆఫీషియల్ పనులూ, షాపింగ్ పనులూ చాలావరకు అయిపోయినట్టే. ఆఖరి నిముషపు చిల్లరమల్లర పనులేవో మిగిలి వుంటే పెందలకాడ భోంచేసి బజారుకి బైలుదేరింది ఒకరోజు. ఇంట్లో అందరూ ఏదో హడా[illegible] తూండటం వల్ల ఒంటరిగానే బైలుదే[illegible]

"నాలుగ్గంటలలోపే ఇంట్లో వుండాలి కాంతీ! ఇవ్వాళ వద్దంటే బైలుదేరావు. వాళ్ళు వచ్చేశారంటే బాగుండదు." గడపదాటుతున్న తనను పదవమారు హెచ్చరించింది అమ్మ.

పని సొంతం పూర్తవ్వకుండానే మూడు దాటింది. వేసంకాలపు ఎండ తన ప్రతాపం పూర్తిగా చూపిస్తోంది. మాడిపోయి, వాడిపోయిన ముఖంతో షాపు బైటికొచ్చింది తను. ఎండ బాధటుంచి ఆ ఎండవల్ల వచ్చిన తలనొప్పి అధికంగా వుంది. ముందు ఏదైనా చల్లటిచోట కూర్చుని కాఫీయో, టీయో తాగితేగాని తలనొప్పి పోయేట్లు లేదు. చుట్టూచూసింది, దగ్గర్లోనే ఒక పెద్ద ఎయిర్ కండిషన్డ్ హోటలు చేతులుచాపి ఆహ్వానిస్తున్నట్లుగా నిలబడివుంది. ప్రాణం లేచివచ్చినట్టయింది. స్నేహితులతోనో, కుటుంబ సభ్యులతోనో తప్ప ఇంతవరకూ ఒంటరిగా హోటల్‌కి వెళ్ళలేదు. తటపటాయిస్తూ కాస్సేపు నిలబడింది. అంతలోనే ధైర్యం తెచ్చుకుంది. ఒంటరిగా పరాయిదేశమే వెళ్ళాలని సంకల్పించుకున్న తను హోటల్లో కప్పు కాఫీ తాగటానికి ఇంత సంకోచపడితే ఎలా?

గబాగబా లోపలికి నడిచింది. బైటికి కనిపించేదానికంటే కూడా గ్రాండ్‌గా వుంది లోపల. అత్యంతాధునికంగా అలంకరింపబడి వుంది. కార్పెట్లు, వాల్ పేపర్లు, కర్టెన్లు, డిమ్‌లైట్లు, చక్కగా అమర్చిన టేబుల్స్, యూనిఫాంలో వున్న వెయిటర్లు- త్రీస్టార్ హోటలన్నా అయ్యుండాలి. ఇక్కడ తన్నెవరూ పెద్దగా పట్టించుకోకపోవచ్చు. ఒకలాంటి నిశ్చింత కలిగింది. చాలా టేబుల్స్ ఖాళీగానే వున్నాయి. ఒక టేబుల్ దగ్గరకెళ్ళి కూర్చుంది.

ఇంతలో వెయిటర్ వచ్చాడు మంచినీళ్ళ గ్లాసుతో.




మసాలాదోశ, కాఫీ ఆర్డరిచ్చి వెనక్కి జారబడి కూర్చుంది. చల్లటినీళ్ళు తాగగానే ప్రాణం కుదుటపడసాగింది. చుట్టూ పరికించింది. అంత పెద్దహోల్లోనూ చెదురుమదురుగా ఏ అర డజనుమందో తప్ప జనం ఎక్కువలేరు.

వెయిటర్ ఆర్డర్ తీసుకొచ్చి బల్లమీద పెట్టాడు. టిఫిన్ తిని కాఫీ తాగింది. తలనొప్పి తగ్గుముఖం పట్టినట్లనిపించింది. వెయిటర్ని పిల్చి బిల్లు తీసుకు రమ్మంది.

కాస్సేపున్నాక అతను ఖాళీ చేతులతో వచ్చాడు. "మా ప్రొప్రయిటర్‌గారు బిల్లు వద్దన్నారండి" అన్నాడు సవినయంగా.

ఆశ్చర్యంగా చూసింది తను. బిల్లు వద్దనటమేమిటి?

గొంతు చిన్నది చేశాడు వెయిటర్. "మీకు ఏది కావాలంటే అదిస్తారట. అడిగి రమ్మంటున్నారు"

అయోమయంగా చూసింది ఈసారి. ఏమిటీ అర్థం లేని మాటలు?

"ఒక్కపూట గడిపితేచాలు. ఏది కావాలంటే అదిస్తారు." మళ్ళీ అన్నాడు.

హటాత్తుగా అతనంటున్నదేమిటో అర్థమయ్యింది. గుండెలు దడదడా కొట్టుకున్నాయి. ముఖం జేవురించింది. చాచి చెంపమీద కొట్టాలనిపించింది. అయినా తమాయించుకుంది.

"వెళ్ళి బిల్లు తీసుకురా" గట్టిగా అంది.


అతను ఏమనుకున్నాడో ఏమో గబగబా వెళ్ళిపోయాడు.

ఓరగా అతను వెళ్ళినవైపు చూసింది. హోలుకి ఆ చివర నిల్చునివున్న ఒక యువకుడి దగ్గరకు వెళ్ళి ఏదో మాట్లాడాడు. కాస్సేపట్లో బిల్లు తీసుకొచ్చాడు.

ఇచ్చితంగా, బిల్లుకి సరిపడా మాత్రం డబ్బు ప్లేట్లో పెట్టి లేచి నిలబడింది.

"అక్కడ నిల్చున్నాయన్ని చూశారుగా? మా ప్రొప్రయిటర్‌గారి అబ్బాయి. బాగా చదువుకున్నాయన కూడా. మీకెంత డబ్బు కావాలంటే అంతిస్తారు" తనలో తను గొణుక్కుంటున్నట్లుగా మళ్ళీ అన్నాడు వెయిటర్.

చీదరింపుగా చూసింది తను. "మళ్ళీ మాట్లాడావంటే పోలీసుల్ని పిలుస్తాను రాస్కెల్! ఆ విషయం చెప్పు మీ ప్రొప్రయిటర్ కొడుక్కి-" గబగబా హోలు దాటి బైటికి వచ్చేసింది.



ఇటీవల విశాఖపట్నంలో మహిళా సంక్షేమ సంస్థ 'వికాసిని'ని ప్రారంభిస్తున్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. శ్రీ బి. అనంత నారాయణ, శ్రీ అల్లూరి సీతారామరాజు, శ్రీమతి కె. రామలక్ష్మీ ఆరుద్ర; శ్రీ ఎమ్. వరహాలశెట్టికి మెమెంటో అందచేస్తున్న శ్రీ సి. ఆంజనేయులురెడ్డి (డి.ఐ.జి.) చిత్రంలో వున్నారు

ఖాళీగా పోతున్న ఆటోలో ఎక్కి కూర్చొనేవరకూ గుండెల్లో అదురు తగ్గలేదు. ఛీ, ఎంత సిగ్గులేని మనుషులు? ఆడది ఒంటరిగా కనిపిస్తే ఎంత చులకనగా చూస్తారీ మగవాళ్ళు! పైగా చదువుకున్నాడట, సంస్కారం లేకపోయినాక ఎందుకూ తగలబెట్టనా? ఇట్లాంటివి జరుగుతుంటాయని కథల్లో చదివిందికాని అనుభవ పూర్వకంగా తెలుసుకుంటే తప్ప నమ్మశక్యం కాలేదు. తలుచుకుంటేనే అసహ్యంగా వుంది. అవమానంతో గుండెలు మండసాగాయి.

ఇంకా చెయ్యాల్సిన షాపింగు వున్నా ఇంటికే బైలు దేరింది. టిఫిన్ తిన్న ఓపికంతా వచ్చిపోయింది. కాఫీతో బాటు పోయిన తలనొప్పి మళ్ళీ మొదలయ్యింది. ఆటో దిగి నేరుగా తన గదిలోకిపోయి ఆస్ప్రో మాత్ర ఒకటి వేసుకుని మంచంమీద వాలిపోయింది.

"పెందలకాడ రమ్మంటే నాలుగు దాటినాక వచ్చి అలా పోయి పడుకుంటావేమిటే!" అనే తల్లి సణుగుడు, "పోనీలే కాస్సేపు పడుకోనీ, ఎండలో తిరిగి వచ్చిందిగా?" అనే తండ్రి సమర్థింపూ వింటూనే నెమ్మదిగా నిద్రలోకి జారిపోయింది.

"చప్పున లేచి తయారవ్వు. వాళ్ళొచ్చే వేళయింది." అన్న తల్లి కుదుపుతో కళ్ళు విప్పింది. టైంచూస్తే అయిదవుతోంది. అరగంట విశ్రాంతితో తన చికాకు చాలా వరకు తగ్గిపోయింది. తలనొప్పీ పోయింది. అయినా ఇప్పుడు పెళ్ళి చూపులంటే విసుగ్గానే వుంది. తప్పక లేచి తయారవ్వసాగింది.

పెళ్ళివారు వచ్చినట్లున్నారు. అన్న, తండ్రి ముందు గదిలోనూ, అమ్మ వంటింట్లోనూ హడావిడి పడుతున్నారు. అతిథుల కాఫీ ఫలహారాలైనాక తను ముందు గదిలోకి వచ్చి కూర్చుంది. ఒక వయస్సు మళ్ళిన దంపతులు, ఒక యువకుడూ కూర్చుని వున్నారు.

"ఇతనే పెళ్ళికొడుకు" పరిచయం చేశాడు అన్న.

తలతిప్పి అతనివైపు చూసి అదిరిపడింది తను. ఒక్కసారే చూసినా, దూరంనుండి చూసినా గంట క్రితం చూసిన మనిషే! అతన్ని అంత త్వరగా మర్చిపోగలదా? అందులోనూ ఆ పరిస్థితిలో—


తల తిరిగినట్లయ్యింది. గంటసేపట్లో పెళ్ళిచూపులకు రాబోతూ వ్యభిచార ప్రయత్నంలో వున్న అతను ఎట్లాంటి మనిషైవుండాలి? అతని జీవితపు విలువలేమిటి? పెళ్ళికి అతనిచ్చే ప్రాముఖ్యత అంతమాత్రమేనా? చదువుకుని, చూడ్డానికి అందంగా వున్న ఈ మనిషి ఒట్టి మేడిపండులాంటి వాడా?

తను మధ్యాహ్నం ఆ హోటల్‌కి వెళ్ళుండకపోతే? అతని నిజస్వరూపం తెలియకపోతే? అన్నివిధాలా బాగున్న ఈ సంబంధానికి ఒప్పుకుని వుండేదికాదా? ఆ ఆలోచనతోనే తన ఒళ్ళు జలదరించింది.

మైగాడ్! ఎంత ప్రమాదం తప్పింది?!

అతనూ గుర్తుపట్టినట్లే వున్నాడు. కుర్చీలో అటూ ఇటూ అసౌకర్యంగా కదులుతున్నాడు. తండ్రి, అన్న వాళ్ళతో ఏదో మాట్లాడుతుంటే తను నెమ్మదిగా జారుకుని వచ్చేసింది.

పెళ్ళివాళ్ళు వెళ్ళిపోయినాక కొంచంసేపటికి తన




దగ్గరకు వచ్చారు అందరూ. ఆమాటా ఈమాటా అయినాక పెళ్ళికొడుకు ఎలా వున్నాడని అడిగారు.

"నా సంగతి సరే, వాళ్ళేమన్నారు?" ప్రశ్నను వాళ్ళకే తిరగ్గొట్టింది.

"వెళ్ళి కబురుచేస్తామన్నారు. ధోరణి చూస్తే సుముఖంగానే వున్నట్లు వుంది." తృప్తిగా అన్నాడు తండ్రి.

తెల్లబోయింది తను. అతనే వద్దంటే తను జవాబు చెప్పేపని తప్పుతుందని ఆశపడింది. అయినా ఎంత ధైర్యం? ఇంత జరిగాక ఏ ముఖంపెట్టుకుని తన్ని పెళ్ళి చేసుకోవాలని?

"నువ్వు జవాబు చెప్పలేదు?" తనవంకే చూస్తూ అన్నాడు అన్న.

"నేనీ పెళ్ళి చేసుకోను." ఖచ్చితంగా అంది తను.

అందరూ తెల్లబోయి చూశారు. ఏదో లాంఛన ప్రాయంగా అడిగారేగాని నచ్చకుండా వుండదని వాళ్ళందరి నమ్మకం.

"ఏం, ఎందుకని?" విచిత్రంగా చూసింది తల్లి. అప్పటికే అవతలివాళ్ళకి నచ్చక, వీళ్ళకి కొన్ని నచ్చక చాలా సంబంధాలు తిరిగిపోయాయి. ఈ సంబంధం ఎలాగైనా కుదురుతుందని ఆవిడ చాలా ఆశతో వుంది.

"ఎందుకేమిటి? నాకు నచ్చలేదు. అంతే" చిరాగ్గా అంది తను.

"అదే, ఎందుకు నచ్చలేదనే అడగటం. అతనికి ఏం తక్కువని? అందం వుంది, డబ్బుంది, ఇంజనీర్ చదువుంది. నీకింకేం కావాలి?" కోపంగా అందావిడ.

"ఏం కావాలా?—" మధ్యాహ్నం జరిగింది చెప్పేద్దామని నోటిదాకా వచ్చింది. అంతలోనే ఏదో అడ్డు పడినట్లు గొంతులోని మాటగొంతులోనేఆగిపోయింది. ఏ ఆడపిల్లయినా తల్లిదండ్రులతో అంత అవమానకరమైన విషయాన్ని తన నోటితో తనే ఎలా చెబుతుంది? ఇంకా తనే జీర్ణించుకోలేక అవస్తపడుతుంది. అప్పుడే ఇంకొకళ్ళతో చెప్పటం సాధ్యమయ్యేదేనా?

చటుక్కున లేచి నిలబడింది.

"ఇప్పుడే పెళ్ళి వద్దంటున్నా వినిపించుకోకుండా మీ అంతట మీరే ఇవన్నీ మొదలుబెట్టారు. ఇప్పుడు ఎందుకిష్టంలేదంటూ ఏమిటీ సాధింపులు? మళ్ళీ చెబుతున్నాను. అమెరికా వెళ్ళివచ్చేదాకా పెళ్ళిమాట ఎత్తడానికి వీల్లేదు. అర్థమైందా?" గట్టిగా అరిచి గబగబా తన గదిలోకి వెళ్ళిపోయింది.

అంతా నోటమాట రానట్లు అలాగే కూర్చుండిపోయారు. "దాని పట్టుదల దానిదే తప్ప పెద్దవాళ్ళ బాధ అర్థంచేసుకోదేం? చిన్నప్పట్నుంచీ ఇదే వరస. ఒట్టి పెంకిఘటం! తనకెంత తోస్తే అంతే. ఆ నాలుగక్షింతలూ వేయించుకెళ్తేమాకెంత నిశ్చింతగా వుంటుంది!—" తల్లి ఏదేదో గొణుక్కోవటం తనకి వినిపిస్తూనే వుంది.

ఆ తర్వాత కొద్ది రోజుల్లోనే తను అమెరికా వచ్చేసింది. వచ్చేటప్పుడుకూడా ఎయిర్‌పోర్ట్‌లో, ఒంటరిగా వెళ్తున్నందుకు కోపంతో, దుఃఖంతో చూస్తూ నిలబడ్డ తల్లిరూపం ఎప్పుడూ కళ్ళముందు కదులుతూనే వుంటు వుంటుంది తనకు. అందరికీ అంతగా నచ్చిన ఆ సంబంధాన్ని వద్దన్నందుకు కారణం అప్పుడు చెప్పలేకపోయినా మళ్ళీ కలుసుకున్నప్పుడైనా చెప్పగలిగేదేమో! తల్లికోపం పోగొట్టగలిగేదేమో! ఇప్పుడిక ఆ ఆశా లేదు. తనతోబాటే ఆ రహస్యం కూడాసమాధిఐపోతుంది—

కారులోని వెచ్చదనంపోయి క్రమక్రమంగా చలి పేరుకోసాగింది. మందమైన కోటూ, హ్యాటూ, గ్లవ్సూ అన్నీ వున్నా నెమ్మది నెమ్మదిగా వాటిల్లో నుండి చొచ్చుకుని, చర్మాన్ని దాటుకుని, లోపలి ఎముకలకు వ్యాపించసాగింది. ఇంకొద్దిసేపు ఇలాగే వుంటే ఫ్రీజైపోవటం ఖాయమే! చలితోబాటు భయం తోడై శరీరం ఒణక సాగింది.

అయినా ఇక్కడి నుండి బైటపడే ఉపాయమేమిటో చూడకుండా వెనకటి సంగతులు ఆలోచిస్తూ కూర్చోవటమేమిటి ఫూల్‌లాగా? అసలీ ఆలోచనలకు అర్థంపర్థం వుండదు. గొలుసు కట్టులాగా ఒకదాన్లో నుండి ఇంకోదాన్లోకి తీసుకుపోయి అసలెక్కడ మొదలయ్యాయో తెలియకుండాజేస్తాయి.

కార్లోనుండి దిగి చుట్టూ చూసింది కాంతి. చలికి

ఈదురుగాలి తోడై హోరెత్తిపోతోంది బైటంతా. గాలికి ఎగిరిపడుతున్న పొడి స్నో ముందున్నదేమిటో కనబడకుండా చేస్తోంది. ఈ రెండుమూడు మైళ్ళూ ఎలాగోలా నడుద్దామన్నా సాధ్యపడేట్లు లేదు. కారు దిగిన కొద్ది క్షణాల్లోనే ముఖమంతా మొద్దుబారిపోయింది. శీతలం శీతలం ఏకమై వుష్ణం పుట్టినట్లు, అంత-చల్లటి మంచూ గాలితో కలిసి ముఖంమీద నిప్పై మండసాగింది. ఇక అంతదూరం నడవటమంటే సజీవ దహనమే!

తిరిగి కార్లో కూర్చోబోతూ మళ్ళీ ఒకసారి ఆశగా రోడ్డంతా ఆ చివరినుండి ఈ చివరివరకూ చూసింది. చీకటి గుహలో ప్రయాణించే బాటసారికి ఆవలివైపు నుండి కనుపించే చిరుదీపంలా అల్లంత దూరం నుండి కారుదీపాలు మసక మసగ్గా కనిపించాయి. కాంతికి పోయే ప్రాణం లేచివచ్చినట్లయ్యింది. చలిలో అలాగే నిలబడింది. కారు దగ్గరకు రాగానే గబగబా చెయ్యూపింది. కారు ఆగగానే తేలిగ్గా వూపిరి పీల్చుకుంది.

కారు ఆన్‌లోనే వుంచి గబగబా దిగి వచ్చాడు అందులోని వ్యక్తి. చలికి బిగుసుకుపోతున్న గొంతుకతో కష్టపడి ఎలాగో తన సమస్య వివరించింది కాంతి. పరిస్థితి గ్రహించాడు అతను. ఇంకొంచం సేపలాగే వుంటే ఆమె పని ఖాళీనే!

తను కారు పరీక్షచేసే సమయంలో ఆమెను తన కారులోకి వెళ్ళి కూర్చోమన్నాడు. మారు మాట్లాడకుండా వెళ్ళి కూర్చుంది కాంతి. వెచ్చటి ఆ కారులో పోతున్న ప్రాణం కొద్దికొద్దిగా వస్తున్నట్లనిపించింది. మెదలకుండా అలాగే కూర్చుంది.

కాస్సేపట్లోనే అతను కారు దగ్గరకు వచ్చాడు.

''ఇంజన్ ట్రబుల్‌లాగా వుంది. ఇప్పుడు చెయ్యగలిగిందేమీలేదు. మీకభ్యంతరం లేకపోతే నా కార్లో మిమ్మల్ని మీ ఇంటి దగ్గర దిగబెడతాను'' ప్రశ్నార్థకంగా చూశాడతను.

కాంతి వెంటనే మాట్లాడలేదు. ఇతన్ని నమ్మటమెలా? నమ్మక ఇక్కడుండటం మాత్రమెలా? రోజూ ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి- రేప్‌లు, దోపిడీలు, హత్యలు. అలా అని ఇక్కడుంటే జరిగే మేలేమిటి? ముందు గొయ్యి, వెనక నుయ్యిలాగా వుంది పరిస్థితి.

అయితే, జరగబోయేది ఎంత ఘోరమైందో తెలియదుగాని ప్రస్తుతం జరుగుతున్నది మాత్రం భరింపరానిదిగా వుంది. అదీగాక, అతనుమంచివాడేఅయ్యుండవచ్చుగదా? ఏది ఏమైనా ఈ భయంకరమైన ప్రదేశం నుండి బైటపడటమే పదివేలు.

సరేనంది కాంతి.

మంచుగుట్టలను జాగ్రత్తగా దాటేస్తూ, వలయాలుగా ఎగురుతున్న స్నోలో నుండి కళ్ళు చికిలించుకుని చూస్తూ కారు నెమ్మదిగా పోనిస్తున్నాడతను. దృష్టి రోడ్డుమీద లగ్నంచేసి ఆమెతో మాటలు మొదలుపెట్టాడు.

''గత పది సంవత్సరాలలోనూ ఇంత పెద్ద స్నో తుఫాను రాలేదట. ఇంకొకటి రెండు రోజులవరకూ ఇలాగే వుంటుందంటున్నారు. అన్నట్లు, నా పేరు క్రిష్టఫర్'' అని కాస్సేపు ఆగాడు.




కాంతి ఏమీ మాట్లాడలేదు.

అతను కొనసాగించాడు. ''స్నోలో చిక్కుకోవటమంతటి నాస్టీ విషయం మరొకటిలేదు. ఇట్లాంటప్పుడు పనికొస్తాయనే కార్లో ఒకటిరెండు బ్లాంకెట్లు వుంచుకోవాలంటారు. అఫ్‌కోర్స్, ఆ సలహా ఎవ్వరూ పాటించరనుకోండి! ఒకసారేమయ్యిందంటే—'' ఎప్పుడో ఎక్కడికో వెళ్తూ స్నోస్టార్మ్‌లో ఇరుక్కుపోయిన సంగతి ఏకరువు పెట్టసాగాడు.

అప్పటికి కాంతి చాలావరకు యథాస్థితికి వచ్చేసింది. శరీరంలోకి వెచ్చదనం ప్రవేశించి క్రమంగా అవయవాలు స్వాధీనంలోకి వచ్చాయి. ఒణుకు తగ్గిపోయింది. రోడ్డువైపు చూస్తూ మాట్లాడుతున్న అతన్ని ఓరగా గమనించింది. అప్పుడప్పుడూ పడే వీధిలైట్ల వెలుగులో ముఖం అస్పష్టంగా కనిపిస్తోంది. ముప్పయ్యేళ్ళలోపే వుంటుంది వయస్సు. కూర్చున్నా అతని తల కారుటాప్‌ని అంటేలా వుంది. అన్ని మందమైన బట్టల్లో వున్నా సన్నగానే కనబడుతున్నాడు. చిన్నగా పెంచిన గడ్డంతో, సన్నటి మీసంతో ముఖం ప్రక్కనుండి హుందాగా కనిపిస్తోంది. చూట్టానికి మంచివాడిలాగే వున్నాడు. మేనియాక్ లక్షణాలేవీ లేవు మరి! అయినా మనిషిని చూసి గుణం కనిపెట్టటం అంత తేలికైన విషయం కాదుగదా?

కాంతి డైరెక్షన్స్ ప్రకారం ఎలాగైతేనేం కారు అపార్ట్‌మెంట్ దగ్గరకొచ్చి ఆగింది. ఇంకా బిక్కుబిక్కుమంటూనే వున్న ఆమె గుండెలు కాస్త కుదుటపడ్డాయి. తేలిగ్గా వూపిరి పీల్చి ఒదిలింది.

''మీకెంతో ఋణపడి వున్నాను. ఐ అప్రీషియేట్ యువర్ హెల్ప్!'' కారు తలుపు తియ్యబోతూ అంది కాంతి. అతను అప్పటికే అటువైపుగా దిగివచ్చి తలుపు తెరిచాడు.

''మీరెందుకు దిగారు? ఇప్పటికే మీకు చాలా శ్రమ ఇచ్చాను. చాలా లేటయ్యింది'' గబగబా అంది.

''నేను చేసింది పెద్దగాలేదు. నా నివాసం ఇక్కడికి దగ్గరే. మీకోసం ప్రత్యేకంగా శ్రమపడింది లేదు. మీరు సేఫ్‌గా అపార్ట్‌మెంట్‌లోపలికి వెళ్ళేవరకూ వెయిట్ చేస్తాను'' పొలైట్‌గా అన్నాడు.

''అబ్బే అక్కరలేదు. ఇక మీరు వెళ్ళవచ్చు'' కంగారుగా అంది.

అతను వినిపించుకోకుండా ఆమెవెంటే అపార్ట్‌మెంట్ బిల్డింగ్‌లో ప్రవేశించాడు. ఆమె తలుపు తాళం తీసేవరకూ అలాగే నిలబడ్డాడు. అంతలోనే ఏదో గుర్తొచ్చినట్లు జేబులో నుండి చిన్న కాయితం తీసి ఏదో వ్రాసి ఆమె చేతికిచ్చాడు.

''మా ఫ్రెండ్ ఒకతనికి గరాజ్ వుంది. గోయింగ్ సర్వీస్‌తో సహా చాలా చౌగ్గా చేసిపెడతాడు. కావాలంటే రేపు అతనికి ఫోన్ చెయ్యండి. నా నంబరు కూడా వుంది మీకేదైనా అవసరమైతే. ఇక వెళ్తాను. గుడ్‌బై!'' అనేసి వెళ్ళిపోయాడు.

అటే చూస్తూ కాస్సేపు నిలబడింది కాంతి. సమయానికి ఆపద్బాంధవునిలా వచ్చి ఎంత సహాయం చేశాడు! ప్రాక్టికల్‌గా తన ప్రాణాల్ని కాపాడాడు! అతనే రాకపోతే—

ఆ రాత్రంతా ఏదో ఒక విధంగా ఆమె ఆలోచనల్లో తారట్లాడుతూనే వున్నాడతను. ఆ రాత్రనేనేమిటి- -

గత స్మృతులలోనుండి తేరుకుని బైటికి చూసింది కాంతి. ఇంకా పడుతూనే వుంది స్నో. కిటికీ అద్దాలమీద రకరకాల డిజైన్లలో పట్టిన ఫ్రాస్ట్, క్రిస్టల్ పొడితో చేసిన పెయింటింగ్‌లాగా తళతళా మెరుస్తోంది.

కాంతి కళ్ళు తదేకంగా అటే చూస్తున్నా మనస్సు ఎటో వుంది. విధి ఎంత చిత్రమైంది! ఒక అపాయంలో చిక్కుకోబోయి ఒక పెద్దమనిషి నుండి తప్పించుకోగలిగింది. ఇంకొక అపాయంవల్ల అనుకోకుండానే ఒక మంచిమనిషికి చేరువయ్యింది. ఆ రెండూ తన జీవితంలో మరువలేని, మరపురాని సంఘటనలు. తన జీవిత గతినే మార్చివేసిన సంఘటనలు. కారుచీకట్లో నుండి ప్రసరించిన కాంతిరేఖల్లా తన జీవితానికి వెలుగుబాటను చూపించిన సంఘటనలు!

ఓ విధీ! మై హాట్స్ ఆఫ్ టు యు!

''జీ! ఏదో ధ్యానంలో వున్నట్లున్నావు. యోగాభ్యాసంగాని మొదలెట్టలేదు గదా ఈమధ్య? డిస్టర్బ్ చేస్తున్నానా?''

భర్త మాటలతో వులిక్కిపడింది కాంతి.

''డోంట్ బి సిల్లీ! స్నోవంక చూస్తూ కూర్చుంటే ఏవో పాత జ్ఞాపకాలు ముట్టుముట్టాయి. సరేగాని, ఇంకా నైట్‌డ్రెస్‌లోనే వున్నావు, ఆఫీసుకెళ్ళటం లేదా?''

''లేదు. ఇంతకుముందే ఫోన్ చేశాను. ఈరోజు మా కంపెనీకి శెలవు. నీ మాటేమిటి?''

''ఆలస్యంగా వెళ్దామని ఆగాను. నీకు శెలవంటున్నావుగా? నేనూ వెళ్ళను.''

''దట్స్ మై గర్ల్!'' కాంతిని రెండు చేతుల్లోనూ బంధించి దీర్ఘంగా పెదవులపై ముంబించాడు క్రిష్టఫర్.